ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.04.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

2. పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో డబుల్ డిజిట్ సీట్లు గెలుచుకుంటుందని సీనియర్ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

3. ఢిల్లీలో ఈరోజు కాంగ్రెస్ ఎన్నికల కమి టి సమావేశమైంది. తెలంగాణలోని మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థుల ఖరారుపై సుదీర్ఘంగా చర్చిస్తోంది.

4. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అవసరమైతేనే బయటకు రావాలని వాతావరణ శాఖ సూచించింది.

**UTHAM KUMAR REDDY**

రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంలో ఖర్చు గురించి ఆలోచించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఎన్టీపీసీకి సహకరించి ఉంటే 4 వేల మెగవాట్ల విద్యుత్ ఉచితంగా వచ్చేదన్నారు. గాంధీ భవన్ లో ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడారు. విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఏదో గొప్పలు సాధించామని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు పంట బీమా

ఇవ్వలేదని, దేశంలోనే పంట బీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గత ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు వారి హయాంలోనే కూలిపోయాయన్నారు.

SHANKAR

**KISHAN REDDY**

కాంగ్రెస్ ఓ ఫెయిల్యూర్ పార్టీ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి పార్టీ అని , ఆ పార్టీని ప్రజలెవ్వరూ నమ్మడం లేదన్నారు. తెలంగాణలో డబుల్ డిజిట్ సంఖ్యలో తాము సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని సొంత పార్టీ నేతలే విశ్వసించడం లేదని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు.

(Shankar)

**NIRANJAN REDDY**

కష్టాల్లో ఉన్న రాష్ట్ర రై తులను ఆదుకొనేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కరువు, అకాల వర్షాల వల్ల రైతులు భారీగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతల ఆవేదన , ఆక్రందన బిన్న రూపాల్లో వ్యక్తమవుతోందని తెలిపారు. కాంగ్రెస్ నేతలు రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పాలని , రైతులను అన్ని విధాలుగా ఆదుకొనేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

(Shankar)

**HARISH RAO**

TET ఫీజులలను తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు. టెట్ ఫీజులను భారీగా పెంచ డం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ , ఎస్టీ, దివ్యాంగులకు కూడా ఫీజుల్లో రాయితీలు ఇవ్వలేదని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం

సరికాదని, గత ప్రభుత్వంలో టెట్ రెండు పేపర్ల ఫీజులు 400ల రూపాయలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు.

(PN)

**KTR**

తెలంగాణలో గత ప్రభుత్వం సాధించిన ఆర్థిక ప్రగతి చెరిపేస్తే చెరగని సత్యం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. పెద్ద రాష్ట్రాలలో 3.09 లక్షల రూపాయల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రగతి నివేదిక వివరాలు  పేర్కొన్నారు.

(PN)

స్వీప్

నాగర్ కర్నూల్ జిల్లా స్వీప్ కోర్ మిటీపై సంబంధిత శాఖ అధికారులతో  జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.    ఈ సమావేశంలో అదనపు కలెక్టర్  మాట్లాడుతూ... జిల్లాలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా   18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలనీ, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**KADIYAM SRIHARI**

భారతీయ జనతా పార్టీ మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు తో కలిసి ఆయన ఈ రోజు  హన్మకొండలో విలేకరులతో మాట్లాడారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆలోచనతో పాటుగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కడియం శ్రీహరి    స్పష్టం చేశారు . ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ   ,  బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని వివరించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు.

(PTC)

**TOLL FEE**

టోల్‌ప్లాజాల వద్ద పెరిగిన వాహనాల పన్ను చెల్లింపు రుసుములు గత అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి. ఏడాదికి ఒకసారి ఏప్రిల్ 1న టోల్ రుసుం పెరుగుతుంది. (హైదరాబాద్-విజయవాడ) జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి ఐదు రూపాయలు, రానూపోనూ కలిపి 10 రూపాయల వరకు పెంచారు. వాణిజ్య వాహనాలు ఒక వైపు ఐతే 10 రూపాయలు, ఇరు వైపులా అయితే 20 రూపాయల వరకు పెరిగింది. స్థానికుల నెలవారీ పాస్‌ను 330 నుంచి 340 రూపాయలకు పెంచారు.

(PN)

**CONGRESS**

ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమి టి సమావేశమైంది. ఈ సమావేశానికి సోనియాగాంధీతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ హాజరయ్యారు. తెలంగాణలో ఇప్పటికే 13 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించవలసి ఉంది. పెండింగ్ లో ఉన్న ఖమ్మం, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ సీట్లకు అభ్యర్థుల ఎంపికపై సమావేశంలో చర్చించారు. అభ్యర్థుల వివరాలు అందవలసి వుంది.

(Shankar)

**HEAT WAVES**

ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులపాటు వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు వడగాల్పుల హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణలో 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

చేసింది. రాబోయే 5 రోజుల్లో ఎండల తీవ్రతతో పాటుగాగ వడగాల్పులు మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాలో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం నుంచే ఉక్కపోత తోడవుతోంది.

(PN)

**COURT-KEJRIWAL**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ను ఢిల్లీ కోర్టు ఈ నెల 15వ తేదీ వరకు న్యాయ నిర్బంధానికి పంపింది. ఈ కేసుకి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మార్చి 21వ తేదీన అరవింద కేజ్రీవాల్ ను అరెస్టు చేసిన సంగతి శ్రోతలకు తెలిసిం దే. ఈడి కస్టడీ ముగియడంతో కోర్టులో ఆయనను హాజరు పరచగా రౌజ్ ఆవెన్యూ కోర్టు ప్రత్యేక సిబిఐ జడ్జ్ కావేరి బవేజా ఆయనకు జ్యుడిషియల్ కస్టడీ విధించారు. అంతకుముందు గత నెల 22వ తేదీన విచారణ న్యాయస్థానం ఢిల్లీ ముఖ్యమంత్రిని ఆరు రోజుల పాటు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కస్టడికి పంపి ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఆ కస్టడీని పొడిగించింది. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేతైన కేజ్రీవాల్ అంతకుముందు తనకు ఈడి జారీ చేసిన తొమ్మిది సమన్లను విస్మరించారు. ఈ కేసుకి సంబంధించి పార్టీ నాయకులు మనీష్ సిసోడియా , సంజయ్ సింగ్ ఇప్పటికే న్యాయ నిర్బంధంలో ఉన్నారు.

NSD

**SHEYPHALI SHARAN-PIB**

సీనియర్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి శేఫాలీ బి శరణ్ ఈరోజు పత్రిక సమాచార బ్యూరో PIB ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు చేపట్టారు. మనీష్ దేశాయ్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో 1990 బ్యాచ్ అధికారి అయిన శేఫాలీ శరణ్ ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆమె ఎన్నికల కమిషన్ లోను , ఆర్థికమంత్రిత్వ శాఖలోను పని చేశారు.

NSD